ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 23 | మే | 2024
పేజీలు 6

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి : పోటు




2 లో

# అవి పంచాయితీలా... మున్సిపాలిటీలా ..!?




**ప్రజాపక్షం/ఖమ్మం :** అవి గ్రామ పంచాయితీలో లేక మున్సిపాలిటీలో అర్థం కాని పరిస్థితి. సజావుగా పాలన సాగుతున్న వేళ ప్రభుత్వం గ్రామ పంచాయితీల స్థాయి నుంచి పట్టణాలుగా ఎదిగాయని మున్సిపాలిటీలుగా మార్చింది. కాదు కాదు మున్సిపాలిటీలుగా మార్చడం కంటే భద్రాచలాన్ని మూడు గ్రామ పంచాయితీలుగా విడగొడితే మంచిదని తదనుగుణంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయితీలుగా వీడగొట్టింది. దానిపైన కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పంచాయితీల విభజన అడుగు ముందుకు పడలేదు. సారపాక ది అదే పరిస్థితి. పారిశ్రామిక ప్రాంతమైన సారపాకను మున్సిపాలిటీలుగా మారుస్తున్నట్లు ప్రకటించి గత పంచాయితీ ఎన్నికల సందర్భంగా జీవో విడుదల చేశారు. కాని ఇంత వరకు సారపాక పంచాయితీయో, మున్సిపాలిటీయో తేల్చ లేదు. పారిశ్రామిక ప్రాంతమైన సారపాక, భద్రాచలం లు స్థానిక పాలక వర్గాలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. ఖమ్మం జిల్లా ఏజెన్సీకి పట్టుగొమ్మల్లా ఉన్న భద్రాచలం, సారపాక పట్టణాలను ప్రభుత్వ పెద్దలే తమ నిర్ణయాలతో ఇబ్బందులు పెడుతున్నారు. భద్రాచలం పట్టణం గ్రామ పంచాయితీగా ఉండేది. దానికి కాదని మున్సిపాలిటీగా మారుస్తున్నట్లు ప్రకటించి పంచాయితీ ఎన్నికలను నిలిపివేశారు. భద్రాచలాన్ని మున్సిపాలిటీగా మార్చడానికి ఏజెన్సీ చట్టాలతో పాటు కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బ్రేక్ పడింది. ఆ తర్వాత మొత్తం భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామ పంచాయితీలుగా విడగొడుతున్నట్లు జీవోను విడుదల చేశారు. అది కూడా బాలారిష్టాలు దాటలేదు. ఇప్పుడు భద్రాచలం పట్టణానికి పాలక వర్గాలు లేక అధికారుల స్వయం నిర్ణయాలతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం పట్టణం మినహా మిగిలిన ప్రాంతమంతా ఆంధ్రాలో విలీనం కావడంతో ఇక్కడ మండల పరిషత్ ఏర్పాటు సాధ్యం కాలేదు. మండల పరిషత్ లేక, ఇటు స్థానిక పాలన లేక భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న వారు సమస్యల పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు పడుతుండగా సారపాక గ్రామ పంచాయితీది అదే పరిస్థితి. బూర్గంపాడు మండలంలో మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సారపాకలో సమీప గ్రామ పంచాయితీలతో కలిపి మున్సిపాలిటీలుగా మారుస్తున్నట్లు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాల్వంచ, మణుగూరు మాదిరే సారపాక కూడా ఆ వరుసలో కలిసిపోయింది. మున్సిపాలిటీగా మార్చి ఎన్నికలు నిర్వహించ లేక పోయారు. అటు పంచాయితీ కాకుండా ఇటు మున్సిపాలిటీ కాకుండా సారపాక త్రిశంకు స్వర్గంలో ఉంది. స్థానిక సమస్యలు ఏ అధికారికి చెప్పాలో అర్థం కాక పారిశ్రామిక పట్టణమైన సారపాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది రోజుల్లో గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం భద్రాచలం, సారపాక పట్టణాల స్థానిక పాలన గురించి నిర్ణయం తీసుకుని పాలక వర్గాలు ఏర్పడేవిధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

## ఆదర్శప్రాయుడు
# మందడపు నాగేశ్వరరావు



### - మూడవ వర్ధంతి సభలో కూనంనేని

**ప్రజాపక్షం/ మధిర :** నేటి రాజకీయ, విద్యార్థి నాయకులకు కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు ఆదర్శప్రాయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో మందడపు నాగేశ్వరరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరజీవి మందడపు నాగేశ్వరరావు విగ్రహం వద్ద నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఎర్రజెండాతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అదే ఒరవడిని మందడపు నాగేవ్వరరావు అనుసరించి అందరికి మార్గదర్శకులు అయ్యారన్నారు. పేదల పక్షాన నిలబడి మల్లారం గ్రామ ఎంపిటిసిగా గెలుపొంది విశేష సేవలందించారన్నారు. అలాగే సిపిఐ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన

మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలుపై
# నిరంతర సమీక్ష

### -ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు
### -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఖమ్మం :** ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే అత్యంత మెరుగ్గా వ్యవహరిస్తుందని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కంటే ధాన్యం సేకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరేట్లు మెరుగ్గా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. గతేడాది కంటే ముందుగానే కొనుగోలు కేంద్రాలను రైతల అవసరాలకు అనుగుణంగా పెద్ద మొత్తంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే గత ప్రభుత్వంతో పోల్చి చూసినప్పుడు నాలుగు లక్షల టన్నుల ధాన్యాన్ని అదనంగా కొనుగోలు చేశామని తుమ్మల తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో నిరంతరం అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు తెచ్చేలా తాలు, కోతలు, తరుగు లేవని గత ప్రభుత్వంలో క్వింటాకు ఏడు నుంచి పది కిలోల వరకు తరుగు తీశారని ఆయన ఆరోపించారు. పంట కొనుగోలు చేసిన తర్వాత ఐదు పని దినాల్లో రైతులకు నగదు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని విస్మరించేది లేదని సన్న బియ్యాన్ని రాష్ట్రంలో దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండడంతో సన్న బియ్యం ఉత్పత్తిని

మిగతా 2లో..

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి : పోటు

**ప్రజాపక్షం/ఖమ్మం :** శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన అంటూ నిరుద్యోగులను వంచించిందని ప్రభుత్వ ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరిని ప్రదర్శించిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు గత పదేళ్ల పాలనలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చిన మోడీ పదేళ్లలో ఆ ఊసెత్తలేదన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిర్వీర్యం అవుతుందని ప్రపంచంలో యువశక్తిని సద్వినియోగం చేసుకోలేని దేశంగా భారత్ ముందు వరుసలో ఉందన్నారు. మేధో వలసను నివారించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పాలకులు దృష్టి సారించాలన్నారు. శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన తీన్మార్ మల్లన్నకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని ప్రసాద్ తెలిపారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వంతో పోరాడేందుకు మల్లన్న గెలుపు అవసరం అన్నారు. ఎస్‌కె జానిమియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**మీడియా సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి అత్యధిక ఓటర్లు ఉన్న ఖమ్మం జిల్లా ప్రజలు మరోసారి తమ సత్తాను చూపించాలని, వామపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అఖండ విజయాన్ని అందించాలని కాంగ్రెస్ వామపక్షాల నేతలు పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఖమ్మంజిల్లా పెట్టని కోటలా ఉందని దానికి తోడు వామపక్షాలు, ఇతర మిత్రులు జత కలిశారని ఆయన తెలిపారు. తీన్మార్ మల్లన్నకు అఖండ విజయాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇండియా కూటమిలోని పార్టీలన్ని మల్లన్నకు మద్దతునిస్తున్నాయన్నారు. 27న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు మల్లన్నకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించ లేదని జావిద్ తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఉద్యోగ, నిరుద్యోగుల పక్షాన మాట్లాడే మల్లన్నకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మల్లన్నను గెలిపించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు మరోసారి తగు రీతిలో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మంజిల్లా ప్రజలు చైతన్య వంతులన్నారు. తీన్మార్ మల్లన్న కు ప్రాధాన్యత క్రమంలో రెండవ నెంబరు వద్ద తొలి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, టిడిపి నాయకులు ఫ్విజయ్, జల్లెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల తోలకాలు ప్రారంభం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులు ఎరువుల తోలకాలు ప్రారంభించారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, లింగాల, చంద్రుపట్ల, రఘునాథగూడెం, పేరువంచ, ముచ్చవరం, బత్తులపల్లి, పాయపూర్ తదితర గ్రామాలలో రైతులు పశువుల, గొర్రెలు , మేకలు, ఎరువుల తోలకాలను ప్రారంభించారు. ఎరువులు వలన భూమి సారవంతం అవుతుందని ,సేంద్రీయ కర్బనం పెరగటం, భూమి తేమశాతం పెరుగుతుందని, చీడపీడలు తగ్గుతాయని రసాయన ఎరువులు వాడకం తగ్గి, దిగుబడి పెరుగుతుందని ఖర్చు తగ్గుతుందని, వ్యవసాయ శాఖ అధికారి రూపా తెలిపారు. అడపాదడపా వర్షాలు వలన రైతులు సాగుపై దృష్టిని ప్రారంభించారు. కల్లూరు మండల పరిధిలో 44 వేల ఎకరాలు ,22,000 మంది రైతులు సాగుపై ప్రత్యేక దృష్టిని సారించి భూమిపై పదును పెట్టేందుకు దృష్టి పెట్టారు. గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులతో పంటలు సాగుపై రైతు వేదికలలో సలహాలు సూచనలు చేస్తున్నట్లు ఏవో తెలిపారు.

# నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/కల్లూరుః** మంచినీటి సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాణిశ్రీ అన్నారు. కల్లూరు లోని రైతు వేదికలో బుధవారం జూలూరుపాడు, ఏనుకూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి ,వేంసూరు, మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు మరియు సిబ్బందితో మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి సరఫరా సమయంలో లీకులు ,మంచినీరు వృధా, లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రజలకు మంచినీరు అందించేందుకు కృషి చేయాలని ,నీరు అందించుటలో నిర్లక్ష్యం చేయవద్దని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా మండల శాఖ అధికారులు ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు డి ఈ హరి ఏ ఈ నితిన్ మిషన్ భగీరథ మండల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు 50 కేజీల బియ్యం వితరణ



**ప్రజాపక్షం/కారేపల్లిః** సింగరేణి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మ బాబు అనారోగ్యంతో శుక్రవారం రోజు చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి దశదిన కర్మలకు 50 కేజీల బియ్యాన్ని మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డు మెంబర్ షేక్ గౌసుద్దీన్ వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాన్ని అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు డొంకిన రవీందర్, ఎండి.కలియుల్లాఖాన్, షేక్ అబ్దుల్ వహీద్, తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమంద నాగరాజు, బాలు చంగా నాయకులు హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు, జూపల్లి వెంకన్న, గోపి, రామారావు, విజయ్, కొడుదల కృష్ణ, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై నిరంతర సమీక్ష

**(మొదటిపేజీ తరువాయి)**

పెంచేందుకు రూ. 500ల బోనస్‌ను ప్రకటించామన్నారు. భవిష్యత్తులో దొడ్డు బియ్యానికి కూడా బోనస్‌ను వర్తింపజేస్తామన్నారు. కేసిఆర్ విస్మరించిన వ్యవసాయ రంగానికి ప్రోత్సహకం అందించి మెరుగైన విధానాన్ని అవలంభిస్తున్నామని తుమ్మల తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గత ప్రభుత్వం బీమాను అమలు చేయకపోవడం వల్లే ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు పరిహారానికి నోచుకోలేదన్నారు.

# ఆదర్శప్రాయుడు మందడపు నాగేశ్వరరావు

**(మొదటిపేజీ తరువాయి)**

సేవలు మరువలేనివన్నారు. ఈరోజు గ్రామంలో వందలాదిమంది ప్రజలు వర్ధంతి సభకు హాజరయ్యారంటే నాగేశ్వరరావు పట్ల మీకున్న అభిమానం ఏమిటో అర్థమవుతుందని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మల్లారం గ్రామపంచాయతీ స్థానాన్ని సిపిఐ కైవసం చేసుకునేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటమే మందడపు నాగేశ్వరరావుకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, పోటు కళావతి, నాగేశ్వరరావు సతీమణి మందడపు రాణి, బెజవాడ రవిబాబు, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ మండల, గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా యోజనపై అవగాహన




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మంజిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, ప్రణాళికాధికారులు, ఉద్యాన వన, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని ప్రగతి సమావేశ మందిరంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వాతావరణ ఆధారిత పంటల బీమాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ నుండి అనిత ఫసల్ బీమా యోజన వాతావరణ ఆధారిత పంటల బీమాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వివిధ శాఖల అధికారులు పాల్గొని బీమా అమలుకు సంబంధించి చర్చించారు.

## మణుగూరు - రామగుండం రైల్వే లైనుకు భూసేకరణ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించతలపెట్టిన మణుగూరు రామగుండం నూతన రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ జరపాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మణుగూరు రామగుండం మధ్య 207.80 కిలో మీటర్ల మేర ప్రత్యేక రైలు మార్గాన్ని నిర్మించనున్న విషయం విధితమే. ఇందుకు సంబంధించి జాతీయ మౌలిక వసతుల అభివృద్ధి కొరకు ప్రజల అవసరార్థం భూ సేకరణ జరపాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలో రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**ప్రజాపక్షం/వైరాః** నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు అన్నారు. బుధవారం నాగరాజు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను గెలిపించి పట్టభద్రుదల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుదల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుదల సమస్యలపై అండగా ఉండి వ్యక్తిగా తీన్మార్ మల్లన్న ఉంటాడని పట్టభద్రుదలు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నాగరాజు అన్నారు.

## గ్రూప్ వన్, గ్రూప్ టు అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించండి

**ప్రజాపక్షం/కారేపల్లిః** గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నష్టపోయిన గ్రూపు1, గ్రూపు 2 అభ్యర్థులకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.1.60లక్షలు నష్టపరిహారం చెల్లిస్తామని, నాటి పిసిసి అధ్యక్షులు, నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, దానిని వెంటనే నిలబెట్టుకోవాలని పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్‌వి.రాకేష్ బుధవారం డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుండి అభ్యర్థులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని, పనిచేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి,యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి సంఘటనలు మరెన్నో జరిగే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వరిగడ్డి వాము దగ్ధం



ప్రజాపక్షం/కారేపల్లి: మాదాచం గ్రామంలో చాగంటి నాగేశ్వరరావు అనే రైతు గడ్డివాము సుమారు రాత్రి 10గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడం జరిగింది. సుమారు 600 వరిగడ్డి కట్టలు కాలిపోవడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకొని ఫైరింజన్‌కి సమాచారం అందించి ఫైరింజన్ సహాయంతో మంటలను అదుపు చేయడం జరిగింది. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సమగ్ర విచారణ జరిపిస్తున్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : నేటి నుంచి సబ్సిడీపై పచ్చిరొట్ట, ఎరువులు, విత్తనాలు, జీలుగు, జనుము అందుబాటులో ఉండనున్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏఓ నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఇందుకు రైతులు తమ భూమి పాసుబుక్కు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకుని రైతు వేదిక వద్దకు వెళ్లి ఏఈఓ ద్వారా కూపన్లను రాయించుకోవాలన్నారు. వాటిని తీసుకుని ఏదులాపురం సొసైటీలో తీసుకోవాలన్నారు. పచ్చిరొట్ట, ఎరువులు, విత్తనాల ఖరీధు సబ్సిడీపోను బస్తాకు జీలుగు 30కేజీలు 111,6, జునుములు 40కేజీలు 1448గా ఉంది.

## ప్రధాని మోడీకి పద్మశ్రీ వనజీవి రామయ్య ఉత్తరం

### - రైలులో ఐదు సాధారణ భోగీలను ఏర్పాటు చేయాలని విన్నపం




ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బుధవారం ఉత్తరం రాశారు. రైలులో ఐదు సాధారణ భోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేపట్టిన కోటి ఉత్తరాల కార్యక్రమంలో భాగంగా పోస్ట్ చేశారు. దీనిని అశోక్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామం నుంచి స్వయంగా తన చేతితో ఉత్తరం రాసి మద్దతు పలికారు. అలాగే సుమారు 10మంది ఉత్తరాలు రాసి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గద్దం వెంకట్రామయ్య, సైదులు, ఉమేష్, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను సజావుగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ మధిర : ఈ నెల 24న నిర్వహించనున్న పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా పాలిసెట్ కో ఆర్డినేటర్ మల్యాల రామస్వామి సూచించారు. బుధవారం టివిఎం ఉన్నత పాఠశాలలో ఇన్విజిలేటర్లతో జరిగిన సమావేశంలో ఆయన ఇన్విజిలేటర్లకు ప లు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులతో సహా ఇన్విజిలేటర్లు ఎవరూ పరీక్షా కేంద్రాఇనికి సెల్‌ఫోన్ తీసుకుని రాకూడదని, స్మార్ట్ వాచ్‌లు ధరించకూడదని తెలిపారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలన్నారు. పరీక్షా సమయం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటలకు ఉంటుందని, 10గంటలకే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు హాజరుకావాలన్నారు. పట్టణంలోని టివిఎం, సిపిఎస్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో టివిఎంలో 220మంది, సిపిఎస్‌లో 190మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఇఓ వై.ప్రభాకర్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రజాపక్షం/కారేపల్లి: ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఈ నెల27వ తేదీన జరుగుతున్నాయి. ఈ పట్టభద్రుదల ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా విద్యావంతులను కోరుచున్నాను. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు తోటమల్ల సాయికుమార్ మాట్లాడుతూ మనసున్న వ్యక్తి నిరుద్యోగుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి జాబ్‌మేళా కార్యక్రమాలను నిర్వహించి 600 పైచిలుకు నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించిన వ్యక్తి మంచి విద్యావంతుడు ప్రతిపక్షంలో ఉంటూ పాలక పక్షంలో జరిగే తప్పులను ఎండగట్టే వ్యక్తిగా మీ అందరి తరపున నేనుంటానని చెప్పే వ్యక్తి నన్ను ఎమ్మెల్సీగా ఎన్నుకుంటే నాకు వచ్చేటటువంటి జీత భత్యాలను కూడా నిరుద్యోగ విద్యార్థులకు పేద వారైనటువంటి నిరుద్యోగ విద్యార్థులు చదువుకుంటున్న మౌళిక వసతులను కల్పిస్తానని సహృదయంతో చెప్పిన గొప్ప వ్యక్తి ఇటువంటి వ్యక్తిని పట్టభద్రులమైనటువంటి విద్యావంతులు అమూల్యమైన ఓటు మూడో నెంబర్ పైన మొదటి ప్రాధాన్యత కల్పించాల్సిందిగా ప్రతిఒక్కరిని కోరారు.

# జీవవైవిద్యాన్ని కాపాడుకోవాలి

### - జిల్లా కో-ఆర్డినేటర్ ఎట్టం శ్రీనివాస్







ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : ప్లాస్టిక్‌ను నిషేధించి జీవవైవిద్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ఎట్టెం శ్రీనివాస్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం గ్రామంలోని ప్రాథమికి పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, యువకులతో అక్కడి పురవీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీవకోటి మనుగడకు ఆధారితమైన మొక్కలను నరకకుండా వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి ఇంట్లో ఔషధ మొక్కలు పెంచి జీవవైవిద్య చట్టాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పచ్చని పరిశుభ్రత పాటించడంతో పాటు మొక్కలను విరివిగా నాటాలన్నారు. దీనికి మహిళలు నడు బిగించి జీవైవిద్యాన్ని కాపాడి భావితరాలకు ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ , జీవవైవిద్య కమిటీ సభ్యులు పల్లెర్ల పాండయ్య, తిమ్మినేనిపాలేం కమిటీ సభ్యురాలు దమ్మపాటి శ్రీదేవి, చింతకాని మండల కమిటీ సభ్యుడు ఎన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతుగా సిపిఐ ప్రచారం



ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి: ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుదల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలో సిపిఐ పార్టీ నాయకులు సిపిఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పట్టభద్రుదల ఓటు హక్కు ఉన్న ఓటర్లను కలిసి సిపిఐ, సిపిఎం, టిజెఎస్ బలపరిచిన ప్రజా గొంతుక నిజాన్ని నిర్భయంగా మాట్లాడే పట్టభద్రుదల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని, అనంతరం కార్యక్రమంలో ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు చెప్పారు. ఈ ప్రచారంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల జమలయ్య, గద్దడ నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, సిపిఐ కౌన్సిలర్లు కొల్లాపూర్ ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, పోలోజు సత్యనారాయణచారి, సిపిఐ నాయకులు మాచర్ల శ్రీను, నేరెళ్ల రమేష్, యూసుఫ్, పిడుగు శ్రీను, గుమ్మడిల్లి దుర్గ, రాము, అల్లగొండ పవన్ పాల్గొన్నారు.

## ఎంఎల్‌సిగా ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించండి


### -మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: ఎంఎల్‌సిగా ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో రానున్న ఎంఎల్‌సి ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రతిపాదన చేస్తూ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పార్టీనాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పని చేసి అన్నపురెడ్డిపల్లి మండల పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకైన బిఆర్‌ఎస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని 3వ నెంబర్ మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కార్యకర్తలను నాయకులకు పలు సూచనలు సలహాలను అందించారు. ఈకార్యక్రమంలో లక్ష్మణరావు, మామిళ్ళపల్లి రామారావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, గోపినాథ్, కొత్తూరు వెంకటేశ్వరరావు, రవి, పుల్లారావు, చల్లా రాంబాబు, అప్పారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటా..

### -మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు



ప్రజాపక్షం/చంద్రుగొండ: బాధిత కుటుంబాలను ఆదుకుంటానని మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలో మహమ్మద్‌నగర్‌లో అగ్ని బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన వారిని ఆదుకోవాలని తహసీల్దార్ సంధ్యారాణితో ఫోన్‌లో మాట్లాడారు. అదే విధంగా సీనియర్ రిపోర్టర్ కోటాచారి మాతృమూర్తి ఇటీవల చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సాబీర్ హుస్సేన్ మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయికంపాడు గ్రామానికి చెందిన రంగిశెట్టి వీరభద్రంకుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దారా బాబు, వైస్ ఎంపిపి నరుకుల సత్యనారాయణ, సొసైటీ వైస్ ఛైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, నాయకులు భూపతి రమేష్, మేడ మోహన్‌రావు, గాది లింగయ్య, సురా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, సుంకర రామారావు, చపలమడుగు రామరాజు, శ్రావణ్, అంచె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో డొల్లతనం..!

### -పని చేయని వారికి మస్టర్
### -కార్యదర్శి కనుసన్నల్లోనే జరిగినట్లు సమాచారం
### -ఏపీవో సలహా మేరకు ఐదుగురితో ఎంక్వైరీ కమిటీ





ప్రజాపక్షం/కూసుమంచి : మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిలో అవినీతి జరిగినట్లుగా బుధవారం ప్రజలు ఉపాధి హామీ పని వద్ద బహిరంగంగా చర్చించుకున్నారు. గత కొన్ని నెలలుగా ఉపాధి హామీ పనులను గ్రామానికి చెందిన ఓ మేట్ నిర్వహిస్తుండగా అట్టి పనుల ఎడల ఎలా నిర్వహిస్తున్నారు. హాజరు శాతం ఎలా ఉంది అనే విషయాలను ముత్యాలగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం వలన ఇదంతా జరిగిందని ఉపాధి హామీ పని చేసిన కూలీల నుండి ఆరోపణలు వస్తున్నాయి. సుమారు 50 మందికి నాలుగు వారాలుగా పని చేయకుండానే హాజరేయగ అక్రమంగా వచ్చిన డబ్బులను ఉపాధి హామీ కార్డు హోల్డర్, పంచాయతీ కార్యదర్శి హాజరు వేసిన వ్యక్తి, మూడు భాగాలుగా పంచుకుంటున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి. పని చేయకుండానే హాజరు ఎందుకేసారని జనం ఆగ్రహంతో చర్చించుకుంటున్నారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ అవినీతిపై కొందరు ఏపీఓకు సమాచారం ఇవ్వగా తాను గత కొన్ని వారాల క్రితం జరిగిన మస్టర్లను తీసుకొని వచ్చి బుధవారం పని జరుగుతున్న ప్రదేశమైన రేగులకుంట చెరువు వద్ద ప్రజల సమక్షంలో చదవగా పనిచేయని వారి పేర్లు వచ్చినప్పుడు పనికి హాజరైన ప్రజలు ఎవరు సమాధానం ఇవ్వకపోవడంతో ఏపీవో ఎంక్వైరీ కమిటీ ద్వారా దీన్ని వెలికి తీయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.

**కార్యదర్శి కనుసన్నల్లోనే పనిచేయని వారికి హాజరు...**

గత మూడు నెలల కు పై బడి జరుగుతున్న ఉపాధి హామీ పని హాజరు రిజిస్టర్ ను పంచాయతీ కార్యదర్శి పరిశీలించకుండా 8 వారాల పైబడి పని ప్రదేశం వైపు కూడా తొంగి చూడలేదని విమర్శలు ఉపాధి హామీ పని చేసే వారి నుండి వినిపిస్తున్నాయి. అందుకే పని చేయని వారికి హాజరు కార్యదర్శి కనుసన్నాల్లో నే జరిగి ఉంటుందని జనం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఈ అవినీతి అక్రమాలకు నిర్లక్ష్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**ఏపీవో అప్పారావు వివరణ...**

ముత్యాల గూడెం ఉపాధి హామీ పని వద్ద గతంలో చేసిన పని మస్టర్లను పరిశీలించి కొందరి పేర్లను పిలువగా ఆ పేరు వారు అక్కడ లేరని దానికి సంబంధించిన పని చేశారా లేదా అని పనికి వచ్చిన వారిని అడిగితే ఎటువంటి సమాధానం చెప్పలేదని తెలిపారు. ఇంకా పనిచేయకుండా చాలామందికి హాజరవేశారన్న ఉపాధి హామీ పని చేసిన కూలీల ఆరోపణపై ఐదుగురితో కమిటీ వేశారని ఆ కమిటీ వారు తేల్చిన వివరాలను బట్టి తదుపరి విషయాలు మాట్లాడతామని ఒకవేళ పనిచేయని వారికి హాజరువేసినట్లు నిరూపణ అయితే ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామాల్లో కంటికి కనిపించని పంచాయతీ కార్యదర్శులు..!




ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : మండల పరిధిలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు కంటికి కనిపించకుండా ప్రజలను తీవర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. దీని అంతటికి కారణం ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేపడం ముఖ్యంగా కనిపిస్తుంది. రుమలాయపాలెం మండలంలో గ్రామ పంచాయతీలో పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియటంతో ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా విధులు నిర్వహించవలసిన కార్యదర్శులు గ్రామపంచాయతీలకు సమయపాలన లేకుండా ఇష్టానుసారం పంచాయతీల కొలువు చేస్తూ ప్రజలను తీవర ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఎంపీడీవో ప్రత్యేక అధికారులు వారిపై పర్యవేక్షణ లేకపోవడం వలన గ్రామాల అభివృద్ధి మరిచారు. మంచినీటి ఎద్దడి నర్సరీలు పారిశుధ్య పనులు పట్టించుకున్న నాధుడే లేడు గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించవలసిన కార్యదర్శులు ఇష్టం వచ్చినట్లు విధులకు వస్తున్నారు. సమయపాలన పాటించని కార్యదర్శులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నిరుద్యోగుల, ఉద్యోగుల పక్షాన మాట్లాడే గొంతుక తీన్మార్ మల్లన్న







### సన్నాహక సమావేశంలో మల్లన్న, రామసహాయం, జారె

ప్రజాపక్షం/దమ్మపేట: శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగుల పక్షాన మాట్లాడే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గ్రౌండ్‌లో ఈ నెల 27వ తారీకు జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు గా పేరున తీన్మార్ మల్లన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాఅన్నారు. బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని కులాల మధ్య, ప్రాంతాల, వ్యక్తుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ప్రవర్తిస్తుందని, దేశ సంపదను కొందరి వ్యక్తుల కోసం దోచిపెట్టే విధంగా చేస్తున్నారని అందుకే ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశ సమైక్యతకు బిజెపి ప్రమాదంగా మారిందని, ప్రతిపక్ష ఐక్యత కీలకంగా మారిందని, తీన్మార్ మల్లన్న గెలుపు ద్వారా ప్రజల గొంతు చట్ట సభల్లో అవసరం చట్టసభల్లో బలమైన అభ్యర్థుల గెలుపు ద్వారా జిల్లా అభివృద్ధి విస్తరిస్తుందన్నారు. విశాల దృక్పథంతో ఎంపీ ఎన్నికల్లో పనిచేసిన వామపక్షవాదులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదే స్ఫూర్తితో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి కొనసాగించాలన్నారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సిపిఎం, సిపిఐ పార్టీల ముఖ్యనాయకులు, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలి : సండ్ర



ప్రజాపక్షం/ తల్లాడ : వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిఆర్‌ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడలో జరిగిన సన్నాహక సమావేశంలో వెంకటవీరయ్య మాట్లాడుతూ విద్యావంతుడు ప్రశ్నించే గొంతుకైన రాకేష్‌రెడ్డి గెలిపించాల్సి బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. గ్రామాల్లో గ్రాడ్యుయేటర్లను కలుసుకుని రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని తెలిపారు. ఈసమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బిఆర్‌ఎస్ అండగా ఉంటుంది



ప్రజాపక్షం/ తల్లాడ : కార్యకర్తలకు బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ మండం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి ప్రసన్న కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రసన్నకుమార్ బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ తరుపున మంజూరైన రూ.2లక్షల చెక్కును బుధవారం రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఇంటి వద్ద వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

ప్రజాపక్షం/ తల్లాడ : వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల రాము అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై అండగా ఉండే వ్యక్తిగా తీన్మార్ మల్లన్న ఉంటారని, పట్టభద్రులు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాయల రాము కోరారు.

## రేపు పాలీసెట్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో మూడేళ్ల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులు చదివేందుకు రేపు ఎంట్రన్స్ పరీక్ష జరగనుంది. శుక్రవారం ఉ.11 గ.ం నుండి మ.1.30 వరకు జిలాల్లోని ఆరు కేంద్రాల్లో పరీక్ష జరగనుంది. ఇందు కోసం 1755 మంది పరీక్ష రాయనున్నారు. 10 గం. వరకు పరీక్ష హాల్లోనికి విద్యార్థులు ప్రవేశించాలని, పరీక్ష ప్రారంభమైన ఒక్క నిమిషం తర్వాత లోనికి అనుమతించని నిబంధన ఉంది. విద్యార్థులు హెచ్‌బి/2బి బ్లాక్ పెన్సిల్, ఎలైసర్, బ్లూ, బ్యాక్ బాల్‌పాయింట్ పెన్ వెంట తెచ్చుకోవాలి. హాల్‌టిక్కెట్‌పై ఫొటోప్రింట్ సరిగా లేనివారు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో పాటు ఐడి ప్రూఫ్ కోసం ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ల పంపిణీ



ప్రజాపక్షం/గుండాల : వాసవిక్లబ్,ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో గత నెల 15న ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య ఆసుపత్రి ఆద్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పంటి పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహామేరకు అవసరం అయిన వారికి కంటి అద్దాలను రాసి ఇచ్చారు. వాసవి క్లబ్,గ్రీన్‌ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు నేతృత్వంలో కంటి అద్దాలను తెప్పించి బుదవారం కంటి రోగులకు అద్దాలను పంపిణి చేశారు. పంఫిణి కార్యక్రమంలో సభ్యులు మానాల ప్రభాకర్, ప్రనీత్, శ్రావన్, గైరిశెట్టి సత్యం, ప్రభాకర్, టి నాగరాజు, రాంబాబు, శ్రీశైలం, పూజిత్, తాటిపల్లి సత్యం, వీరన్న. ఆర్‌ఎంపి వైద్యులు భాస్కరాచారి, మైమూద్, సత్యం, రాము, సతీష్, సోలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు వ్యాపారులు ఆదివాసీలకు నష్టం వాటిల్లకుండా చూడాలి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : తునికాకు వ్యాపారులు ఆదివాసీలకు నష్టం వాటిల్లకుండా చూడాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. బుధవారం ఎస్‌పి కార్యాలయంలో ఆయన జిల్లాలోని తునికాకు కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణ చేసే కార్మికులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణకు తిరిగే కాంట్రాక్టర్లు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మావోయిస్టులకు సహకరించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మణుగూరులో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మం:** వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ సమావేశంలో సిపిఐ, సీపీఎం, టీడీపీ, టిజేఎస్ పార్టీల నాయకులు హాజరై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నకు మద్దతు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో గోదావరి వరదలు వచ్చి అతలాకుతలమైతే నా కూతురు బర్త్‌డే క్యాన్సల్ చేసుకొని రెండు డీసీఎంల సరుకులు సుమారు ఎనిమిది లక్షల విలువచేసే సరుకులను గోదావరి పరివాహక ప్రాంత వాసులకు పంపిణీ చేశానన్నారు. నిజంగా ఒక్కసారి ఆలోచించండి, పేద ప్రజలకు మంచి చదువు అందాలి అని విదేశాలలో పేద పిల్లల్ని చదివిపిస్తున్న తీన్మార్ మల్లన్న ఓడిపోవాలా మీరు చెప్పండి సోదరులారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఏం చేశారు చెప్పాలని ప్రశ్నించినందుకు కెసిఆర్ నాపై ఎన్నో కేసులు పెట్టినా ఒక్కరోజు కూడా మల్లన్న తలవంచలేదన్నారు. ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకకైతే కావాలని నా పైన 100 కేసులు పెట్టి 100 రోజులు పైన జైల్లో పెట్టినారని, అయినా ఏం మాత్రం తీన్మార్ మల్లన్న అదరలేదు, బెదరలేదన్నారు. పేద ప్రజల కోసం జైలుకెళ్లాడు అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని చెబుతున్నారు, ఏం చేసిందని నీ కూతురు జైలుకెళ్ళింది... సారా కేసులో మద్యం కేసులు జైలుకు పోయింది... సిగ్గుండాలి... ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. కెసిఆర్, కేటీఆర్ విషయం ఏమిటంటే నీవు రాజకీయ యుద్ధం చేస్తా అంటే ... నేను రాజకీయ యుద్ధమే చేస్తా, తీన్మార్ మల్లన్న జీవితం తెరిసిన పుస్తకం, రాజకీయాల్లోకి వచ్చే ముందు నేను కోటిన్నర రూపాయలు ప్రభుత్వానికి విరాళంగా అందజేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఏజెన్సీ ప్రాంతంలో కొన్ని చట్టాలను సవరణ ,రద్దు చేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు నేరుగా వేతనాలతో పాటు కార్మిక చట్టాల ప్రకారం అన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమాజానికి పట్టిన చీడపురుగులు కల్వకుంట చంద్రశేఖర రావు కుటుంబాన్ని అన్నారు. మీ బిడ్డలకు రక్షణ కోసం, మన పేదల జీవితాల కోసం ఈ తమ్ముడుకు మల్లన్నకు అండగా ఉండి ఓటు రూపంగా ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి




**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ములకలపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సమస్యలను సర్వే చేశారు. ఈకార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్‌కే ఉమర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కంజా కృష్ణలు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కూలీలకు గడ్డపారలు, పారలు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జాబు కార్డులో ఉన్న వారికి పని కల్పించాలని, పని ప్రదేశాల్లో మంచి నీళ్ల ప్యాకెట్లు సప్లై చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా రూ 50లక్షలు చెల్లించాలన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే కూలీలకు చెల్లించాలని, వారానికి ఒక సారి మాస్టారు స్లిప్పులను ఇవ్వాలని, ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిల్ల తల్లులకు ఆయాలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వంకా సురేష్, దొబ్బాయి వెంకటేశ్వర్లు, చవ్వల ఆదినారాయణ, ముదిగొండ మల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/ చింతకాని :** వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం మండలస్థాయి ఎమ్మెల్సీ సన్నాహాక సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి బసవయ్య ఇంటి ఆవరణం నందు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పట్టభద్రుల సమస్యలపై అవగాహన కలిగి ఉన్న తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవటం ద్వారానే పట్టభద్రులకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గెలుపొందిన ఎమ్మెల్సీ పట్టభద్రుల సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఇండియా కూటమి బలపర్చిన నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోపూరి పూర్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, సిపిఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పాల్గొన్నారు.

# ఆ విద్యుత్ స్తంభాల సంగతేంటి..?

**-కాంక్రీట్ లేకుండా లైన్ ఏర్పాటు చేస్తారా?**
**-అధికారులు ఎందుకు మౌనం**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో రింగు రోడ్డు నుండి రోడ్డు అభివృద్ధి పనుల కోసం రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డ ప్రక్కన వేసిన స్థంభాల్లో అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పట్ల ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. స్థంభాలు వేసిన వాటిపై ఎందుకు నిబంధనలకు విరుద్ధంగా వేశారు అని ప్రశ్నించకుండా కాంక్రీట్ లేకుండా చేసిన స్థంభాలపై అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. ఆ స్థంభాలు తీసి మరల భూమిలో కాంక్రీట్‌తో స్థంభాలు వేవేసే విధంగా చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికే రింగు రోడ్డు నుండి ఇందిరమ్మ కాలనీ వైపు వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ స్థంభాలు ఏర్పాట్లు పూర్తిగా ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా కాంట్రాక్టర్ అధికారులకు తెలిసిన తెలియక వేసిన స్థంభాలపై మరోసారి దృష్టి సారించి కాంక్రీట్ లేకుండా చేసిన స్థంభాలు తీయించి మరల కాంక్రీట్ వేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జరిగే పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేవారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక అలా సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐడిఓసి కార్యాలయం రూం.నెం. ఎఫ్ 7లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉ.10 గం. నుండి సా.5 గం. వరకు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెంట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 70 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని, ఈనెల 24 వరకు ఈ అవకాశం ఉందన్నారు.

## అకాల వర్షాలు అంటు వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం ఆమె ప్రజాపక్షంతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మురికి కుంటలు నీటి కాలువలపైన ఆయిల్ బంతులను వేసుకోవాలని, వర్షపు నీరు మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా చూసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తా చెదారం లేకుండా చూడాలని అటువంటి ప్రాంతాలలో దోమలు పెరిగి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాలు వస్తాయన్నారు. జలుబు జ్వరం ఒంటిపైన దురదలు వంటిని వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని, అనారోగ్య కారణమైన లక్షణాలు కనిపిస్తూ వెంటనే అప్రమత్తంగా ఉండి వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** పట్టభద్రుల ఎంఎల్‌సిగా బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న రాకేష్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా తిప్పనపల్లి గ్రామంలో పట్టభద్రులను కలిసి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. అబద్ధపు మాటలతో కాంగ్రె స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తదనంతరం పరిపాలన చేయడం కూడా చేతకావడం లేదని ఆరోపించారు. ఐదు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా బాబు, వైస్ ఎంపిపి సరుకుల సత్యనారాయణ, సొసైటీ వైస్ ఛైర్మన్ వెంకటనారాయణ, జిల్లా నాయకులు భూపతి రమేష్, మేడ మోహన్‌రావు, గాదె లింగయ్య, సూరా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, చాపలమడుగు రామరాజు, సుంకర రామారావు, అంచె కృష్ణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఖమ్మం నగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఖమ్మం పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో 10 గంటలకు పట్టభద్రుల ఖమ్మం వరంగల్ నల్లగొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ముఖ్య నాయకులంతా సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ రఘునాథ్ యాదవ్ మువ్వా విజయ బాబు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, తదితరులు హాజరు అవుతారని ఆయన తెలిపారు.